

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## పర్యావరణహిత దీపావళిని జరుపుకోండి

### మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**ఆత్మకూరు, అక్టోబర్30ప్రభాతవార్త:** దీపావళి పండుగను ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు పూర్తిగా ఆసా ్వధించేందుకు పర్యావరణహితంగా జరుపుకోవాలని ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు. దీపావళి పండుగ ప్రతి ఒక ్కరి జీవితంలో చీకట్లు తొలగించి వెలుగులు నింపాలని అందరికి లక్ష్మీకటాక్షం కలగాలని ఆకాంక్షించారు. నరకాసురుడి పీడను శక్తిస్వరూపిణి సత్యభామ వధించి లోకానికి ఆనంద వెలుగులు నింపిన స్త్రీశక్తికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకోవడం ఆనవాయితీ అనానరు. సంప్రదాయబద్ధంగా దీపాలను వెలిగించి పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ సంతోషకరమైన, ఆరోగ్యవంతమైన దీపావళిని జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కోరారు.

## నారా లోకేష్‌కు ఎమ్మెల్యే ఘనస్వాగతం



**వింజమూరు, అక్టోబర్30, ప్రభాతవార్త:** తెలుగు దేశంపార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీముఖ్య మంత్రి నందమూరి తరాక రామారావు విగ్రహావి ష్కరణకు అమెరికా వెళ్ళిన మంత్రి నారా లోకేష్‌కు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ , గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, నగిరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, తానా మాజీ అధ్యక్షుడు అంజ య్య చౌదరిలు నారా లోకేష్‌కు పుష్పగుచ్ఛం అంద జేసి స్వాగతం పలికారు. రాష్ట్రంలో నూతన పెట్టు బడు లకు ఎన్ఆర్ఎలు సహకారాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటామని సురేష్ తెలిపారు.

## నగర ప్రజలకు మేయర్ దీపావళి శుభాకాంక్షలు



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 30,ప్రభాతవార్త :** నెల్లూరు నగర ప్రజలకు డిప్యూటీ మేయర్లకు, కార్పొరేటర్లకు, కో ఆప్షన్ సభ్యులకు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ బుధవారం ఒక ప్రకటనలో దీపావళి శుభాకాంక్షలు.ఈ దీపావళి పర్వదినాన మీ జీవితంలో కోటి కాంతుల వెలుగులతో నిండాలని,ఆ భగవంతుని ఆశీస్సులు మీకు,మీ కుటుంబ సభ్యలకు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

## ప్రజా సేవలో పోలీస్ పాత్ర ముఖ్యమైనది

### ఏఎస్పీ సిహెచ్ సౌజన్య : నగరంలో పోలీసుల క్యాండిల్ ర్యాలీ





**నెల్లూరు క్రైం, అక్టోబర్ 30, ప్రభాతవార్త** పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నగరంలో బుధవారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ జరిగింది. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ పేరెడ్ గ్రౌండ్ నుండి కెవిఆర్ పెట్రోల్ బంక్ వరకు అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ క్యాండిల్ ర్యాలీనిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన అడిషనల్ ఎస్పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ ఏ సందర్భంలోనైనా ప్రజాసేవలో ముందు వరుసలో ఉండేది పోలీస్ మాత్రమేనని అన్నారు. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారని, వీరి త్యాగాలను ఎప్పటికి మర్చిపోలేమన్నారు. ఈ ర్యాలీలో పోలీసు అమరవీరులకు జేజేలు, జోహార్లు పలుకుతూ జయహో పోలీస్ అన్నా అనే నినాదాలు చేస్తూ విజయవంతంగా ర్యాలీ పూర్తయింది. ఈ ర్యాలీ టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డి, రూరల్ డిఎస్పి శ్రీనివాస రావు, ఏఆర్ డిఎస్పి వెంకటేశ్వర రావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంటరీ సమన్వయకమిటీ లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త** ఒంగోలు పార్లమెంటరీ సమన్వయకమిటీ సమావేశం బుధవారం ఒంగోలులో జరిగింది. ఈ సమావేశానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయ ణరెడ్డి, జిల్లా మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనే య స్వామి, ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు.

## బీసీల సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి



**నెల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో చట్టబద్ధంగా జనాభా లెక్కల్లో సమగ్ర కుల గణన జరపాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం18 ద్వారా విధివిధానాలపై సన్నాహాలు చేస్తుందని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా కులగణన త్వరగా జరపాలని బుధవారం విజయవాడ ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని రాష్ట్రంలోని పలువురు బీసీ నేతలు ఆయనకి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కేసన శంకరరావు, రాష్ట్ర ఎన్నికల హామీ మేరకు చట్టసభలో 33 శాతం , స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీల రిజర్వేషన్లు పునరుద్ధరించాలని, ఎస్సీ ,ఎస్టీల వలెనే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం చేసి వెంటనే అమలు చేయాలని, ఇలా బీసీల జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కలిసి, 12 విజ్ఞాపన పత్రాలను సమర్పించారు. ఇంకా వారు ఔత్సాహిక బీసీ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా వారికి శిక్షణ నిప్పించుటతో పాటు ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా విధాన నిర్ణయం చేయాలని, ఎస్సీ, ఎస్టీల వలెనే బీసీ బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి వాటిని వెంటనే భర్తీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మార్కెట్ యార్డులు, దేవాలయాలు, విశ్వవిద్యాలయాలు, పలు కార్పొరేషన్‌లో బీసీలకు 50 శాతం నామినేటెడ్ పోస్టులు కేటాయించాలని వారు కోరారు. ఇంకా ప్రతి జిల్లాలో రెండు ఎకరాల స్థలం కేటాయించి అందులో 100 కోట్ల బడ్జెట్‌తో బీసీ భవనాల నిర్మాణం మొత్తం 26 జిల్లాలో జరపాలని, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా మహాత్మా జ్యోతిబాపూలే- సావిత్రిబాయి పూలేల పేరిట స్మృతి వనం ఏర్పాటు చేయాలని వారు సీఎంను కోరారు.

## నరక చతుర్దశి శుభాకాంక్షలు



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 30, ప్రభాతవార్త** మండల ప్రజా ప్రతినిధులు ప్రజలందరూ నరక చతుర్దశి నాడు ప్రజల్లో అజ్ఞానం అనే చీకటిని జ్ఞానీపు వెలుగులతో దీపావళి పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని కలగాలని ప్రతి కుటుంబం పండుగ వేడుకలు జరుపు కోవాలని తహశీల్దార్ కె. స్ఫూర్తిరెడ్డి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు.

## విన్నపాలు విన్నవించాలంటే ఇన్‌ఛార్జీ దిక్కు

**కలువాయి అక్టోబర్ 30 ప్రభాతవార్త** మండలంలోని ఆయా గ్రామాలలో తరచు వివిధ సమస్యలతో వినియోగదారులు రైతులు తమ సమస్యలను మండల అధికారులకు విన్నవించాలంటే కీలక శాఖలకు ఇన్‌చార్జిలే దిక్కు కావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇటీవల జరిగిన బదలీలలో భాగంగా ఎంపిడిఒ మరోక ప్రాంతానికి వెళ్లడం పొదలకూరు ఎంపిడిఒకి కలువాయి ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చారు. అదే విధంగా గత నాలుగు సంవత్సరాలనుండి విద్యుత్‌శాఖ గృహనిర్మాణ శాఖకు సంబందించి అధికారులను ఏఇలను నియమించకపోవడం గమనార్హం ఈక్రమంలో గహనిర్మాణ శాఖకు సంబందించి సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.మండలంలో దాదాపు ఎనిమిది పంచాయితీలకు ఇంజనీరింగ్‌లే దిక్కుఅ య్యే పరిస్ధితి తద్వారా మండలంలోని పలు సమస్యల విన్నపాలు విన్నవించుకోవాలంటే వారి పరిస్థితి వర్ణనాన తీరంగా మారింది.ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత అధికారులను త్వరితగతిని నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబర్30, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 21,808క్యూసెక్కుల వంతున వరదప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తి సామర్థ్యం 78టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 67.751టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 300,పెన్నా డెల్టాకు 50,కండలేరు వరద కాలువకు పదివేలు క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.176మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## జిల్లాలో 4 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్‌లు

### ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్
### నవంబర్ 1 నుండి మార్చి 2025 లోగా
### మొదటి సిలిండర్ పొందవచ్చు
### జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 30, ప్రభాతవవార్త** దీపం 2 పథకం కింద జిల్లాలో అర్హులైన సుమారు 4 లక్షల మందికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను నవంబర్ 1వ తేది నుండి ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వెల్లడించారు. దీపం - 2 పథకం కింద దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ప్రకటించడంతో ఆ పథకాన్ని పేదలకు అందించే వివరాలను బుధవారం కలెక్టర్ శంకరం హాల్‌లో మీడియా సమావేశంలో వివరించారు. జిల్లాలో 4 లక్షల 6 వేల 522 గ్యాస్ కనెక్షన్లు క్రియాశీలకంగా ఉన్నాయని వారందరికీ ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. లబ్ధిదారులు ప్రతి నాలుగు నెలలకు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందవచ్చన్నారు. నవంబర్ 1 నుండి మార్చి 2025 వరకు మొదటి సిలిండర్ పొందవచ్చనని గ్యాస్ సిలిండర్ పొందిన 48 గంటలలో లబ్ధిదారులకు సబ్సీడీ డిబిటి ద్వారా ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేస్తుందన్నారు. నవంబర్ 1వ తేదిన ఆయా నియోజకవర్గాలలో జిల్లాలో మంత్రులు, శాసన సభ్యులు పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. లబ్ధిదారులకు మొదటిసారి నవంబర్ 1 నుంచి మార్చి 2025లోగా రెండవ సారి ఏప్రిల్ నుండి జూలైలోగా మూడవ సారి ఆగస్టు నడుండి నవంబర్ లోగా గ్యాస్ సిలిండర్లు పొందవచ్చునన్నారు. దీపం క్రింద 2 లక్షల 33 వేల 398 ఉజ్వల పథకం క్రింద 24వేల 318 మందికి సిఎస్ఆర్‌లో ఒక లక్ష 208 కనెక్షన్లు మిగిలిన వారు తెల్ల కార్డు కలిగిన వారు ఉన్నారని తెలిపారు. ఎమైనా సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల కొరకు ఏ విధమైన దరఖాస్తులు చేయనవసరం లేదన్నారు. సాధారణ గ్యాస్ బుకింగ్‌లాగా చేసుకోవాలన్నారు. క్రియాశీలకంగా ఉన్న ఎల్‌పిజి కనెక్షన్లు ఆధార్ నెంబరు అనుసంధానం తెల్లరేషన్ ఇతర శాఖల డేటాబేస్‌తో సరిపోలిన ఎల్‌పిజి కనెక్షన్ వారిక ఈ పథకం వర్తిస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికి ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఓ వెంకట రమణ పాల్గొన్నారు.

## లక్షా 10 వేల రూపాయలకు బాలుడుని అమ్మిన యువతి

### బాలుడు కిడ్నాప్ కేసులో నలుగురు అరెస్ట్
### కావలి డిఎస్పీ పి.శ్రీధర్



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** లక్షా 10 వేల రూపాయలకు ఓ యువతి బాలుడిని కిడ్నాప్ చేసి అమ్మిన వైనం కావలి ప్రాంతంలో తీవ్ర సంచలనం సృష్టించింది. కావలి పట్టణంలోని వెంగళరావు నగర్‌లో జరిగిన 14 నెలల బాలుడు తేజ కిడ్నాప్ కేసులో నలుగురిని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చినట్లు కావలి డిఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. బుధవారం కావలి డిఎస్పీ కార్యాలయంలో కిడ్నాప్ చేధించిన వైనాన్ని డిఎస్పీ పి.శ్రీధర్ వివరించారు. 24 గంటల్లో కిడ్నాప్ అయిన బాలుడిని చేధించిన ఘనత కావలి పోలీస్‌కు దక్కిందన్నారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌కు చెందిన పల్లపు రాజేశ్వరి తన 14 నెలల బాబు తేజతో కలిసి నివాసం వుంటున్నారన్నారు. ఆమె భర్త బేల్దారి పనుల నిమిత్తం 10 రోజుల క్రితం హైదరాబాద్‌కు వెళ్లాడన్నారు. ఈ నెల 28వ తేది మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో తన బాబును ఉయ్యాలలో నిద్రపుచ్చిందన్నారు. ఆ బాబు నిద్ర పోతుండగా ఇంటి డోర్ గడి పెట్టి ఇంటి బయట వున్న బాత్‌రూమ్‌లోని స్నానానికి వెళ్లిందన్నారు. స్నానం చేసిన తర్వాత ఇంట్లోకి వెళ్లి చూడగా ఉయ్యాలలో వున్న తన బాబు కనపడకపోవడంతో కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. దీంతో పోలీసులు దర్యాప్తును ప్రారంభించడం జరిగిందన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు ఎస్‌బి డిఎస్పీ, నెల్లూరు రూరల్ డిఎస్పీ, కావలి డిఎస్పీల పర్యవేక్షణలో కావలి టు టౌన్ సిఐ,ఎస్ఐలు, సిబ్బంది, కావలి వన్‌టౌన్ సిఐ, ఎస్ఐ సుమన్, సిబ్బంది, కావలి రూరల్ సిఐ, ఎస్ఐ తిరుమలరెడ్డి, కావలి రూరల్ సర్కిల్ సిఐ, బిట్రగుంట ఎస్ఐ భోజ్యానాయక్, సిబ్బంది నాలుగు టీములుగా ఏర్పడి బాలుడి ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కిడ్నాప్ అయిన 24 గంటల లోపే బాలుడిని అపహరించిన ముద్దాయిల్ని ఈ నెల 29వ తేది రాత్రి పట్టుకోవడం జరిగిందన్నారు. కందుకూరు గ్రామ శివార్లలో ముద్దాయిల్ని పట్టుకొని వారి వద్ద నుండి బాబును కాపాడి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు.వెంగళరావునగర్ ప్రాంతంలో పనిమనిషిగా వున్న స్వరూప ఆమెకు గతంలో పరిచయమైన ఉపేంద్ర అనే అతను పెంచుకోవడానికి పిల్లలు కావాలని అడిగాడన్నారు. ఉపేంద్ర అన్నకు పిల్లలు లేకపోవడంతో పిల్లలు కావాలని స్వరూపను అడగడం జరిగిందన్నారు. స్వరూప డబ్బులు కోసం బాబును కిడ్నాప్ చేసి వింజమూరుకు చెందిన ఉపేంద్ర అనే అతనికి లక్షా 10 వేల రూపాయలకు బాబును అమ్మేసిందన్నారు. ముద్దాయిల్ని అరెస్ట్ చేసి వారి స్వాధీనంలో వున్న నేరానికి ఉపయోగించిన కారును, లక్షా 10 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ శ్రీధర్ తెలిపారు.

**ముద్దాయిలు వీరే :** 14 నెలల బాబును కిడ్నాప్ చేసిన నలుగురు ముద్దాయిల్ని మీడియా సమావేశంలో నిలబెట్టారు. కావలి జనతాపేటకు చెందిన శెట్టిపల్లి స్వరూప, ఎఎస్‌పేట మండలం పొనుగోడు గ్రామానికి చెందిన గండవరపు ఉపేంద్ర, కావలి నార్తు జనతాపేటకు చెందిన షేక్ నజీమ్, కావలి పట్టణ బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన పెరణంపాటి అశోక్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టు టౌన్ సిఐ గిరిబాబు, ఎస్ఐ సుమన్, టు టౌన్ ఎస్ఐ గోపీలు పాల్గొన్నారు.

## ఐ లవ్ కావలి అనే నూతన ఒరవడిని సృష్టించిన ఎమ్మెల్యే దగుమాటి

### ఎమ్మెల్యే దగుమాటి ఆలోచనా విధానం ఎంతో అద్భుతం
### దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రశంసలు






**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** ఐ లవ్ కావలి అనే నూతన ఒరవడిని సృష్టించి, కావలి ప్రజల మనోభావాలకు అద్దంపట్టేలా ఒక నూతన అనుభూతి కలిగించే విధంగా ఈ రోజు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా వుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రశంసలు కురిపించారు. బుధవారం రాత్రి మంత్రి రామనారాయణరెడ్డి కావలి పట్టణ ట్రంకురోడ్డులోని ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటితో కలిసి సందర్శించారు. మంత్రికి ఎమ్మెల్యే దగుమాటి భారీ స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు బిజెపి, జనసేన, టిడిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. సెల్ఫీ పాయింట్‌లోని మహనీయుల చిత్రమాలికలు, ఐ లవ్ కావలి చిహ్నాన్ని చూసి మంత్రి ఆనం ఆనందం వ్యక్తం చేశారు. సరదాగా అందరితో కలిసి ఎమ్మెల్యే, మంత్రిలు సెల్ఫీలుదిగి అందరిని ఆకర్షించారు. వంద అడుగుల ఎత్తులోని జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. ఈ సెల్ఫీ పాయింట్‌ను ఐ లవ్ కావలి కృష్ణారెడ్డి అని పిలిస్తే బాగుంటుందన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. విజ్ఞానాన్ని, విజ్ఞాన సంపదను పెంచుకునే ప్రదేశాన్ని కావలి పట్టణ ట్రంకురోడ్డు నడిబొడ్డున అందరిని ఆకర్షించే విధంగా ఎమ్మెల్యే ఏర్పాటు చేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. జలదంకి మండల పరిషత్ అధ్యక్షుడుగా దగుమాటి ఎన్నిక కావడానికి నేను ఎంతగానో కృషి చేశానన్నారు. రాజకీయ రంగ ప్రవేశం చేసిన కృష్ణారెడ్డి ఈనాడు వ్యాపారవేత్తగా ఎదిగి ప్రజాస్వామ్య వ్యవస్థలో తన ఉనికిని కాపాడుకుంటూ ఇవాళ శాసనసభ్యుడుగా ఎదిగారన్నారు. ఈ రోజు నేను కృష్ణారెడ్డితో రావడం అనేది ఎంతో అరుదైనదన్నారు. కావలి పట్టణంలో ఏర్పాటు చేసిన ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్‌లో జాతీయ జెండాని ఏర్పాటు చేయడం కాకుండా మహనీయుల చిత్రమాలికలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఎన్టీ రామారావు దగ్గర నుంచి నేటి చంద్రబాబునాయుడు వరకు అందరి రాజకీయ నాయకులు, మహాత్మా గాంధీ మొదలు మాజీ రాష్ట్రపతి వెంకయ్యానాయుడు వరకు చిత్రమాలికలు ఏర్పాటు చేసి ఎమ్మెల్యే దగు మాటి ఒక విజ్ఞాన కేంద్రంగా రూపొందించడం చె ప్పుకోదగ్గ విశేషమన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి నేతలు గుంటుపల్లి రాజ్‌కుమా ర్‌చౌదరి, బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులరెడ్డి, జనసేన కావలి ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, బిజెపి నేతలు కందుకూరు వెంకట సత్యనారాయణ, సి.వి.సి.సత్యం తదితర నేతలు పాల్గొన్నారు.

## మంచితనానికి నిర్వచనం బచ్చాభాయి



**బుచ్చి అక్టోబర్ 30 ప్రభాతవార్త** మంచితనానికి నిర్వచనం బచ్చాభాయ్ అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు.బుచ్చిరెడ్డిపాళెం ఎస్ఎస్ కళ్యాణ మండపంలో జరిగిన బచ్చాభాయి సంతాప సభలో ముఖ్య అతిథులుగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొదట బచ్చాభాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బచ్చాభాయి ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు 2నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు. బచ్చాభాయి లాంటి వ్యక్తి లేనిలోటు తీర్చలేనిదని అన్నారు. ఆయన కుటుంబానికి తమ సహాకారం ఎప్పుడు ఉంటుందని ఆయన హామి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు బచ్చాభాయి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఆయన కుమార్తె మాజీ ఎంపిటిసి సభ్యురాలు ఫర్వీనాకి రాజకీయ భవిష్యత్తు కల్పిస్తామని ఎమ్మెల్యే హామిఇచ్చారు. బచ్చాభాయిలేని లోటు పార్టీకి ఎన్నడు లేరని లోటు అని అన్నారు. అనంతరం పెన్నా డెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి, చైర్మపర్స న్ మోర్ల సుప్రజా, తెలుగుదేశం సీనియర్‌నాయకులు చేజుర్ల వెంక టేశ్వర్లురెడ్డి తదితరులు మాట్లాడారు. బచ్చాభాయి కుమార్తె మాజీ ఎంపిటిసి ఫర్వీనా భావోద్యోగంతో తన తండ్రి గురించి మాట్లాడింది. ఈకార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అద్యక్షులు ఎంవిశేష య్య, బత్తల హరికృష్ణా సీనియర్‌నాయకులు జొన్నవాడ దేవ స్దానం మాజీ చైర్మన్ పుట్టాసుబ్రమణ్యంనాయుడు, ఏటూరు శివరామకృ ష్ణారెడ్డి, వింజం రామనాయుడు. దొడ్ల కోదండరామిరెడ్డి,కౌన్సిలర్ వైష్ణవి, బిజెపినాయకులు యినుగూరు బాలయ్య, తెలుగుదేశం నాయకులు దుగ్గిశెట్టి హరినాద్, భువనేశ్వరం మురళీ, కె .హరిరెడ్డి ,కావలి వెంకటేశ్వర్లు, మైనార్టీనాయకులు సర్దార్‌బాబు, బషీర్‌భాయి, అహ్మద్‌భాయి, జాఫర్‌బాయి, టిడిపినాయకులు తాళ్ళ నరసింహ స్వా మి, వింజం మహేష్‌నాయుడు, జనసేనపార్టీనాయకులు తుమ్మలప్రసాద్, షబ్బీర్ బాయి, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ ,కౌన్సిలర్ శ్రీదే వి,అధికారులుఎంపిడిఒశ్రీహరి,టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు సభ్యురాలిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎంపికయ్యారు. గురువారం ఈ మేరకు ప్రభుత్వం జాబితాను విడుదల చేసింది. గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఢిల్లీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్‌గా విశేష సేవలు చేసిన ఆమె ప్రస్తుతం టీటీడీ బోర్డు మెంబర్‌గా ఎన్నికయ్యారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణిగా, నెల్లూరు జిల్లా వ్యాప్తంగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు రెండు పర్యాయాలు వెంకటేశ్వరస్వామి వైభోత్సవాలు నిర్వహించారు. అనేక దేవాలయాల పున:ప్రతిష్ఠాపనతో పాటు వివిధ ప్రాంతాల్లో నూతన ఆలయాల నిర్మాణానికి అనేక దానధర్మాలుచేశారు. అలాగే శ్రీకాళహస్తి, జొన్నవాడ, కాణిపాక వంటి ఆలయాల కుంభాభిషేకంతో పాటు వివిధ సేవలు అందించారు. ఇటీవల శ్రీశైలం మల్లిఖార్జున స్వామికి స్వర్ణరథాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ టీటీడీ బోర్డు మెంబర్‌గా తనను ఎంపిక చేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈస ందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునా యుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి కేటాయించడం సంతో షంగా ఉందని, తప్పకుండా ఆ నమ్మకం నిలబెట్టుకొని శ్రీవారి భక్తులకు ఉత్తమ సేవలు అందిస్తామన్నారు. కలియుగదైవం శ్రీ వెంకటేశ్వరునికి సేవ చేసే భాగ్యం లభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆధ్యాత్మికతను పెంపొందించేలా, టీటీడీ విశిష్టతను కాపాడేలా పని చేస్తామని పేర్కొన్నారు. కోవూరు ప్రజల ఆశీస్సులతో తాను ఈ స్థాయిలో ఉన్నానని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కందుకూరు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



**కందుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, వైసీపీ శ్రేణులకు, నాయకులకు, అభిమానులకు వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళికి నియోజకవర్గ ప్రజలందరికి జీవితాలలో వెలుగులు నిండి, నియోజకవర్గంలోని ప్రతి ఇంటా దీపకాంతులతో సుఖసంతోషాలతో వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు కందుకూరు వైసీపీ ఇన్‌ఛార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆకాంక్షించారు. చీకటిని తరిమికొట్టి వెలుగులు నింపే ఈ దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త కాంతులు నింపాలని ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాల మధ్య సురక్షితంగా ఈ వెలుగుల పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయస్థాయి చదరంగం పోటీలకు గొట్టేటి హిమతేజస్విని



**బుచ్చి అక్టోబర్ 30 ప్రభాతవార్త** జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ చదరంగం పోటీలకు నారాయణ స్కూల్ విద్యార్థిని గొట్టేటి హిమతేజస్విని ఎంపికైంది బాపట్ల జిల్లా ఎడ్లపల్లి గ్రామంలో ఈనెల 28,29 తేదిలలో నిర్వహించిన 68 వ రాష్ట్రస్దాయి అండ్ 17 బాలికల చదరంగం పోటీల నందు బుచ్చిరెడ్డిపాళెం నారాయణ స్కూల్‌లో 9 వ తరగతి చదువుతున్న గోట్టేటి హిమ తేజస్విని ప్రధమస్దానంలో నిలిచింది.నవంబర్‌లో మద్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్దాయి చదరంగం పోటీలకు అర్హత సాధించింది. స్కూల్ ఉపాద్యాయులు,తోటి విద్యార్దులు ఆచిన్నారిని అభినందించారు.

## సహకార సొసైటీ ఏర్పాటు



**కోవూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త** కోవూరు నియోజకర్గంలోని చేనేతలందరికి ఉపాధీ కల్పించాలనే లక్ష్యంతో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి ఆదేశాలు స్ఫూర్తితతో నూతన చేనేత సహాయసహకార సొసైటీకి శ్రీకారం చుట్టడం జరిగిందని చేనేత నాయకులు కె.వి శేషయ్య తెలిపారు.కోవూరు మండలం గుమ్మళ్ళ దిబ్బ గ్రామంలో బుధవారం ఈసొసైటీకి ఏర్పాటుకు సంబందించి సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కొత్తగా ఏర్పడిన జాతీయ ప్రజా స్వామ్య కూటమి ప్రభుత్వం చేనేతలకు ఉపాధీ కల్పించాలని లక్ష్యంగా ఈ కొత్త సొసైటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.కొత్తగా ఏర్పడ బోయే సొసైటీలకు గిట్టుబాటు ధర కల్పించి ముడి సరుకులు అందించడం తయారు చేస్తున్న వస్త్రాలు కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకుంటుందని అన్నారు.నూతనంగా ఏర్పాటు అయిన శ్రీరాజేశ్వరీ చేనేత సొసైటీకి కీ ప్రమోటర్‌గా పోలిశెట్టి వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. చేనేత అసిస్టెంట్ డవలప్‌మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పులి సురేష్ తదితరులున్నారు.

## ఎస్సీ, ఎస్టీలు చట్టాలపై మరింత అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త** ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెడుతుందని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ నిర్మలానంద బాబా అన్నారు.కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ లో బుధవారం పౌరహక్కులదినం కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేకమైన చట్టాలు రూపొందించడం జరిగిందని వాటిని వారు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటువంటి పౌరహక్కుల దినాన్ని ప్రతి నెల ఎస్సీ, ఎస్టీ ఏరియాలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలో పొందుపరచివున్నారన్నారు. ఎస్టీ , ఎస్సీ ఏరియాలో ఎక్కడైనా దళితులు గాని, గిరిజనులు గాని ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అలాంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్థారు సూచించారు. వచ్చిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకొటామన్నారు. ఎక్కడైనా దళితులు, గిరిజులు గాని వివక్షతకు గురవుతుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో . ఎంపీడీవో శ్రీహరిరెడ, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఏపీఎం సుబ్బరాజు, .. గ్రామ సచివాలయ ఉద్యోగులు,తదితరులు ఉన్నారు.

## నాగేశ్వరరావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది



**కోవూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు ఎన్. నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందిన విషయం విధితమే. ఈ మేరకు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను బుధవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. అంకితభావంతో పనిచేసే నాగేశ్వరరావు అకాల మరణం కోవూరులోని పార్టీకి కూడా తీరని లోటే అన్నారు. అనారోగ్యంతో ఉన్న నాగేశ్వరరావును కాపాడుకోవాలని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 8 లక్షలు, వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా మరో రూ.5 లక్షలు వెచ్చించి చెన్నై అపోలో ఆస్పత్రిలో మెరుగైన చికిత్సను అందించినా నాగేశ్వరరావును కాపాడుకోలేకపోయామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, జి. అశోక్‌కుమార్, , మధుసూదన్‌రావు, ఉన్నారు.

## పచ్చిరొట్ట పైర్లు పెంచి నేల ఆరోగ్యాన్ని రైతులు కాపాడుకోవాలి




**కోవూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగు చేసే రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని దిగుబడి పెంచుకునేలా దృష్టి పెట్టాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ తూర్పు పల్లిపాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోందిలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ పొటాష్‌ను దుక్కిలో కూడా సగభాగం వేసుకుని పైరుకు వ్యాధి నిరోధక శక్తి పెరిగేలా చూడాలన్నారు. వీటి వలన పురుగు, తెగుళ్ల బారిన పడకుండా ఉంటుందన్నారు. రైతులు వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు లేకుండా పురుగుమందులు ఎక్కువ సార్లు పిచికారి చేసి సాగు ఖర్చులు ఎక్కువ చేసుకోవద్దన్నారు. విచక్షణారహితంగా వీటిని వాడడం వలన మిత్ర పురుగులు కూడా పూర్తిగా నశించిపోతాయన్నారు. పంటలపై పురుగుమందుల అవశేషాలు మిగిలిపోవడం వలన ప్రజలు క్యాన్సర్ వంటి జబ్బులు బారిన పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా రైతులు పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము వంటి వాటిని పెంచి అనంతరం వాటిని కలియదున్నడం వలన నేల ఆరోగ్యం బాగుపడి పోషకాలన్నీ పైరుకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, మెహర్నిసా, మత్స్యశాఖ సహాయకులు కోటీశ్వరమ్మ, రైతులు ఉన్నారు.

## ఆక్రమణలు తొలగించండి తహసీల్దార్‌కు కాలనీవాసుల వినతి



**కోవూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త** : కోవూరులోని ఎన్‌ఎస్‌ఆర్ కాలనీ ప్రాంతంలో సైడు కాలువకు అడ్డంగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎన్‌ఎస్‌ఆర్ కాలనీ వాసులు సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ నిర్మలానంద బాబాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరాలుగా ఈ కాలనీలో సరైన సైడు కాలువలు లేక వర్షం పడినప్పుడు నీరంతా రోడ్లపైకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఈ కాలనీకి సైడు కాలువలు మంజూరు అయినప్పటికీ మురుగునీరు పోయే మార్గం లేక ఈ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కాలనీ నుంచి ప్రధాన కాలువలోకి నీరు వెళ్లకుండా పక్కనే ఉన్న లేఅవుట్ నిర్వాహకులు గోడను నిర్మించి ఉన్నారన్నారు. దీనిపై అధికారులు స్పందించి ఆక్రమించిన గోడను తొలగించి మురికి నీరు పోయేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్. బుజ్జయ్య, టి. రాములు, విజయ్, ఆలీ, రమణయ్య, ప్రశాంత్, మోహన్, రాము, తదితరులు ఉన్నారు.

## ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి



**కోవూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త :** ప్రస్తుతం విద్యాశాఖకు సంబంధించి ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ కార్డులను ప్రభుత్వం ఇస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం విద్యార్థులకు సంబంధించి ఆధార్ కార్డుల్లో పుట్టిన తేది, తదితరవి తప్పుడు తడకలుగా ఉండడంతో దీనికి సంబంధించి కాంప్లెక్స్ స్థాయిలో ప్రభుత్వం ద్వారా ఆధార్ కేంద్రం ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రహీమ్.. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు ఆయన స్పందిస్తూ ఈ విషయమై ఆధార్‌కు సంబంధించిన జిల్లా అధికారులతో మాట్లాడి రెండు మూడు రోజులు లోగా ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన ఎంఈవోకు సూచించారు.

## రైతులు సమస్యను అర్థం చేసుకోవాలి



**కోవూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త** : గ్రామ పంచాయతీకి సంబంధించిన మురికినీరు పోయే విషయంలో రోడ్డు సమీపంలో ఉన్న రైతులు సమస్యను అర్థం చేసుకోవాలని ఈవోపీఆర్డీ శ్రీని వాసులు తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీకి సంబంధించి రోడ్డు సమీపంలో ఉన్న మురికినీరు పోయే విషయం లో కొంతమంది రైతులు గ్రీవెన్స్‌డేలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు బుధవారం ఈవోపీఆర్డీ శ్రీనివాసులు గంగవరం గ్రామానికి వెళ్లి పంచాయతీలో రైతులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రైతులే ఈ సమస్యను పూర్తిస్థాయిలో అర్థం చేసుకుని పరిష్కారం దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కయ్యూం, రైతులు ఉన్నారు.

## బీఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో దీపావళి వేడుకలు



**కందుకూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డులోని బీఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ నందు బుధవారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బాణ సంచా కాల్చి వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. శ్రీ కృష్ణుని, సత్యభామ, నరకాసురుడు వేషధారణతో బాల బాలికలు అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ఏయుగంలోనైనా చెడు మీద మంచి విజయం సాధిస్తుందని, అందుకు నరకాసురుని మీద శ్రీకృష్ణుని విజయమే ఉదాహరణ అని తెలియజేశారు. పాఠశాల డైరక్టర్ జి.బాల భాస్కరరావు మాట్లాడుతూ ఈ దీపావళి పండుగ అందరి జీవితాలో వెలుగునింపాలిన ఆకాంక్షించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజీ డైరక్టర్ బి.నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి నైపుణ్యగణన శిక్షణ



**వింజమూరు, అక్టోబర్30ప్రభాతవార్త:** మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన శిక్షణా కార్యక్రమాన్ని ఎంపిడిఒ కె.శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపిడిఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య శిక్షణ మరియు ఉపాది కల్పన సర్వేను సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి 15సంవత్సరాల నుండి 59సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు ఎలాంటి నైపుణ్యాన్ని కలిగి ఉన్నారో సమాచారాన్ని సేకరించి నివేదికలు తయారు చేయాలన్నారు. నైపుణ్య శిక్షణ ఉపాది కల్పనతో అర్హులైన వారికి ప్రభుత్వం రానున్న రోజుల్లో ఉపాది కల్పన చేపట్టాలనే ఉద్దేశంతో ఈకార యక్రమాన్ని చేపట్టిందన్నారు. సచివాలయ సిబ్బంది విధిగా వారి పరిధిలోని నివాసాలకు వెళ్ళి సమగ్ర సమాచారాన్ని సేకరించాలన్నారు. ఈకార యక్రమంలో సచివాలయ సిబ్బంది , సచివాలయ కార్యదర్శులు, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్‌పహారా నడుమ ఉప్పలపాడు వేలం పాటలు

### పాటమద్యంలోస్వల్ప వాగ్వాదం -సర్దిచెప్పిన పోలీసులు



**వలేటివారిపాలెం అక్టోబరు 30, ప్రభాతవార్త** మండలంలోని ఉప్పలపాడు లో బుధవారం పోలీస్ పహారీ మద్య శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ భూములకు కౌలు నిమిత్తం వేలంపాటలు నిర్వహించా రు.శ్రీస్వా మివారికి ఉప్పలపాడులో 71.28సెంట్లు మెట్టభూమి ఉంది. ఈ భూమిని మూడేళ్లకొకసారి కౌలుకు ఇవ్వడం ఆనవాయితీ.ఇందులో బాగంగా బుధవారం గ్రామంలోని శ్రీరామాలయం వద్ద ఆలయ ఈవో కార్తీక్ అధ్యక్షతన సర్వేనంబర్ల వారీగా బహిరంగ వేలాం వేశారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ వేలంపాటల ద్వారా స్వామివారికి ఏడాదికి రూ.4,76,100లు మేర కౌలు ఆలయానికి జమఅయింది.సర్వే నంబరులోని 186లో ఎ14.20 సెంట్లభూమిని రూ.66వేలకు గొంది కోటేశ్వరరావు,సర్వేనంబరు185లోరి 56.20సెంట్ల భూమిని రూ.4.05లక్షలకి సోమనేని శ్రీను, సర్వే నంబరు 81/17లోని 0.88సెంట్లు బీడుభూమిని రూ.5,100కి అనుమోలు ప్రసాద్‌లు బహిరంగ వేలంలో సొంతంచేసుకున్నారు.మూడవసారి వేలం నిర్వహించు సందర్బంలో వేలంపాట పాడుకునే విషయంలో పాటదారుల మద్య స్వల్ప వాగ్వాదం నెలకొంది.పోలీసులు సర్దిచెప్పారు.ఈ కార్యక్రమంలో అధికారి బాస్కర రెడ్డి,ఇన్స్ పెక్టర్ సత్యనారాయణతోపాటు పలువురు పాలొన్నారు.తమ గ్రామ భూములకు సంబందించి తమ గ్రామంలో వేలంపాటల నిర్వహణ విషయమై తనకు కనీస సమాచారం ఇవ్వకపోవడమేమిటని సర్పంచ్ వింజం వెంకటేశ్వర్లు అధికారులును ప్రశ్నించారు.అయినా ఆయనకు తగిన సమాచారం దొరకలేదు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ యువనేత సోమినేని రవీంద్రతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

**మోహరించిన పోలీస్ పహారా:** వేలంపాటల సందర్బంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రర్త చర్యగా సుమారు 20మంది పోలీసులుతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.గుడ్లూరు సీఐ మంగారావు,గుడ్లూరు,లింగసముద్రం వలేటివారిపాలెం ఎసైలుతోపాటు పలువురు పోలీస్ సిబ్బంది హాజరైనారు.

## 2వ తేదిన జడ్పిలో జిల్లా రివ్యూ కమిటీ సమావేశం

**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త** జిల్లా రివ్యూ కమిటీ సమావేశం నవంబర్ 2వ తేదిన జిల్లా ఇంచార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ అధ్యక్షతన జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పొదలకూరు రోడ్డులో గల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో 2వ తేది మధ్యాహ్నం 2.30 గంటలకు ఇన్చార్జి మంత్రి అధ్యక్షతన జరిగే సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని కనుక ఈ సమావేశానికి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని తెలిపారు.

## శివరామయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కందుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త** కందుకూరు మండలం అనంతసాగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగినేని శివరామయ్య ఇటీవల మరణించారు. బుధవారం వారి స్వగ్రామంలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## విపిఆర్ నివాసం వద్ద కేతంరెడ్డి సంబరాలు



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 30, ప్రభాతవార్త** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నియామక వార్త వినగానే యువ నాయకుడు కేతం రెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఆనందోత్సాహాలతో కేతం రెడ్డి అనుచరులు బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. టిటిడి బోర్డు సభ్యురాలిగా ఎంపికైన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శాలువాతో సత్కరించిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి అభిమానులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్బంగా కేతం రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతుల ధార్మిక చింతనకు మెచ్చిన ఆ దేవదేవుడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా టిటిడి ప్రభుత్వం ఇప్పించారన్నారు. పరోపకారమే లక్ష్యంగా నిస్వార్ధ రాజకీయాలు చేసే వేమిరెడ్డిప్రశాంతి రెడ్డి టిటిడి పాలక మండలి సభ్యురాలిగా ఆ పదవికే వన్నె తేగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. విపిఆర్ దంపతులు తెలుగుదేశం పార్టీ చేసిన సేవలు గుర్తించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి టిటిడి బోర్డులో సభ్యత్వం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కేతం రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేతం రెడ్డి అనుచరులతో పాటు జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో గ్రామసభ



**చేజర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం రీసర్వేపై రైతుల నుండి వచ్చిన భూ సమస్యలపై గ్రామసభను నిర్వహించారు.ఈ సభను ఇంచార్జి తహసిల్దారు మస్తానయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రీసర్వేలో భూములకు సంబందించి పారదర్శకంగా జరగకపోవడంతో పలు వినతి పత్రాలు తాహసిల్దారుకు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆర్ఐ గ్రామ రెవిన్యూ అధికారి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏటూరు పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు



**చేజర్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని ఏటూరు ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు ముందస్తు దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## రైన్‌బో స్కూల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు





**బుచ్చి అక్టోబర్ 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం రెయిన్‌బో స్కూల్‌లో పాఠశాల డైరక్టర్ చిట్టిబాబు నేతృత్వంలో పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం ముందు లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు.అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కోలహలంగా టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క విశిష్టతను గురించి వివరించారు. టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. 14 సంవత్సరాల వనవాసం తరువాత సీతాదేవి రామునితో కలిసి రాజ్యానికి వచ్చిన సందర్భంగా దీపావళిని జరుపుకుంటామని దీపావళి యొక్క విశిష్టతను గురించి వివరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోగోలు మండలంలో రియల్ ఎస్టేట్ యజమానుల ఆగడాలు ఆపాలి

### జాయింట్ కలెక్టర్‌ని కలిసిన దళిత సంఘర్షణ సమితి మల్లి



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** బోగోలు మండలంలో రియల్ ఎస్టేట్ యజమానుల ఆగడాలు ఆపాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్ కార్తీక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా మాటాడారు. బోగోలు మండలంలో ఎస్సీ,ఎస్టీ కాలనీల చుట్టు రియల్ ఎస్టేట్ యజమానుల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. రియల్ ఎస్టేట్ యజమానులకు రెవెన్యూ యంత్రాంగం కొమ్ము కాస్తుందని తెలిపారు. కోవూరు చెరువు భూములలో కూడా రియల్ ఎస్టేట్ యజమానులు భూములను ఆక్రమించుకున్నారన్నారు. 7 ఎకరాల చెరువు భూమిలో కూడా రియల్ ఎస్టేట్ యజమానులు ఆక్రమించారన్నారు. రెవెన్యూ అధికారులు వారికి అండగా వున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ కాలనీల చుట్టు రియల్ ఎస్టేట్ యజమానులు ఆయా కాలనీలకు దారి లేకుండా చేస్తున్నారన్నారు. వెంటనే పరిశీలించి విచారణ జరిపించాలని కోరారు.

## మున్సిపల్ కమిషనర్‌ను అభినందించిన ఆర్టీసీ డియం



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌ను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్టీసీ డియం రాపూరు శ్రీనివాసులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ప్రధానమంత్రి స్వనిధి లోన్ ఇప్పించడంలో బెస్ట్ ఫెర్మారెన్స్ అవార్డును మంత్రి నారాయణ చేతుల మీదుగా అందుకోవడం పట్ల డియం అభినందించారు. కమిషనర్ శ్రావణ్‌కుమార్‌కు వచ్చిన అవార్డు పట్టణంలోని మిగతా అన్ని శాఖల అధికారులకు స్ఫూర్తిని, ప్రేరణను కలిగిస్తుందనడంలో సందేహం లేదన్నారు. నిబద్ధతతో పనిచేసే అధికారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ డియం శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు.

## రెడ్‌క్రాస్ ఉద్యమ ప్రారంభకులు హెన్రీ డునాంట్ వర్ధంతికి నివాళులు



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో రెడ్‌క్రాస్ ఉద్యమ ప్రారంభకులు హెన్రీ డునాంట్ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా రెడ్‌క్రాస్ రక్త కేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. హెన్రీ డునాంట్ 1863లో రెడ్‌క్రాస్ ఉద్యమానికి నాంది పలికారన్నారు. యుద్ధంలో గాయపడ్డ సైనికులకు వైద్య సేవలు అందించడానికి ప్రారంభించిన రెడ్‌క్రాస్ పేరు విశ్వవ్యాప్తంగా అతి పెద్ద మానవతా ఉద్యమంగా రూపుదిద్దుకుందన్నారు.1901లో తొలి నోబుల్ శాంతి బహుమతి గ్రహీత హెన్రీ డ్యూనాంట్ అని తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి కావలి రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో గుర్తింపు పొందాయన్నారు. ఇటీవల కావలికి విచ్చేసిన ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ బృందం కావలి రెడ్‌క్రాస్ కార్యక్రమాలను ప్రశంసించిందన్నారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్,కె. హరి నారపరెడ్డి, కలికిసాయికుమార్‌రెడ్డి,ఐ.రాజశేఖర్, రెడ్‌క్రాస్ రక్త కేంద్రం సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

## వింజమూరులో పొలం పిలుస్తోంది



**వింజమూరు, అక్టోబర్30ప్రభాతవార్త:** వింజమూరులోని, 1,2 సచివాలయాల పరిధిలో పొలం పిలుస్తోంది కార యక్రమాన్ని బుధవారం వ్యవసాయ శాఖ ఎఒ శివనాగప్రసాద్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎడిఎ రామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పచ్చిశనగ సాగుచేసే రైతులు పొలం చుట్టూ ఆవాలు సాగుచేయాలన్నారు. ఈవిధంగా చేయడం వలన పంటను ఆశించే చీడ పురుగుల ఉధృతిని తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవచ్చన్నారు. ట్రైకోడెర్మా వంటి ముందు పిచికారి చేయాలన్నారు. విత్తన శుద్ధితో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాల గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఎఇఒ మనోహర్, విఎఎ ప్రభావతి, ఎఎంసి వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపాలెం, పరకొండపాడులో పొలం పిలుస్తోంది



**గుడ్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త** మండలంలోని కొండారెడ్డిపాలెం, పరకొండపాడు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి బి.రవికుమార్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ శనగ పంట యాజమాన్య ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఆఖరి దుక్కిలో 2 తన్నుల పశువుల ఎరువు, 18 కేజీల యూరియా, 125 కేజీల ఎస్ఎస్‌పీ, 14 కేజీల ఎంఒపీ వాడాలన్నారు. లేదా 50 కేజీల డీఏపీ, 14 ఎంఒపీ వాడాలన్నారు. విత్తటానికి ముందు విత్తనాన్ని తిరం, కాప్టన్ మందును 3 గ్రాములు కిలో విత్తనానికి చొప్పున వాడి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. విత్తిన 36 గంటలలోపు 1 లీటరు పెండిమితాలిన్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి వాడాలన్నారు. పంట బెట్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు 20 గ్రాముల యూరియా 1 లీటరు నీరు చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. పంట తొలిదశలో రబ్బరు పురుగు ఆశిస్తుందని, దీని నివారణకు క్లోరిపైరిపాస్ 2.5ఎంఎల్ లేదా నోవాల్యురాన్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి వాడాలన్నారు. పూత కాయ దశలో శనగపచ్చ పురుగు నివారణకు మొగ్గ దశలో వేప నూనెను 5 ఎంఎల్ లీటరు నీటికి కలిపి వాడాలన్నారు. పురుగు ఉధృతి ఉన్నప్పుడు స్పైనోసాడ్ 0.35 ఎంఎల్ లీటరు నీటికి కలిపి వాడి నివారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్రీనివాసులు, సహాయకులు అనిల్ వర్మ, రైతులు పాల్గొన్నారు.

## సంఘంలో చేరండి.. సంఘటితంగా ఉద్యమించండి



**ఉలవపాడు, అక్టోబర్ 30, ప్రభాతవార్త** ఉలవపాడులోని రైల్వే రోడ్డులో మండల ఆటో వర్కర్స్ యూనియన్(సీఐటీయు) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు ఏ.రాజారామ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సీఐటీయు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సర్టిఫికేట్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పడం సరికాదన్నారు. ఈ పాటికే డిగ్రీలు, ఫీజులు చదువుకున్న నిరుద్యోగ యువత ఉపాధి లేక ఆటో రంగంలోకి వచ్చారని పేర్కొన్నారు. వారికి వచ్చే సంపాదనంతా ఆటో యజమానులకు కిస్తీలు కట్టడానికే సరిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిట్నెస్ టెస్టులను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పడం వలన అదనంగా ఆర్థిక భారం ఆటో కార్మికుల పైన పడుతుందని పేర్కొన్నారు. వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. పాత పద్ధతిలోనే ఫిట్నెస్ సర్టిఫికేట్లను ఇవ్వాలని కోరారు. ఉలవపాడు మండలంలోని ఆటో కార్మికులంతా సీఐటీయు యూనియన్‌లో చేరి సంఘటితం కావాలని, తద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అనంతరం 2024 సంవత్సరం సభ్యత్వ క్యాంపియన్‌ను ప్రారంభించారు. కార్మికులందరూ సంఘటితంగా తమ సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. అందుకోసం యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవడం ప్రాధమిక కర్తవ్యం అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయు ఉలవపాడు మండల నాయకులు ఎస్‌డీ జహీర్, డి.కోటేశ్వరరావుతో పాటు ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్‌కే సుల్తాన్, ఉపాధ్యక్షులు ప్రభాకర్, సహాయ కార్యదర్శి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులకు అభినందనల వెల్లువ



**కలువాయి అక్టోబర్ 30 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కలువాయి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు విధులు నిర్వహిస్తున్న పలువురు వైద్యాధి కారులకు సిహెచ్‌సి వైద్యులు వైద్యసిబ్బంది బుధవారం అభినందనలు సత్కారాలు అందజేశారు. సిహెచ్‌సి నందు రెండో వ వైద్యురాలుగా నియమితులైన ఎం. విజయలక్ష్మీ అదే విధంగా పిహెచ్ ఎన్‌గావిధులు నిర్వహిస్తు పదోన్నతిపై సిహెచ్‌ఓగా మర్రిపాడుకు బదలీ అ యిన మేరి జ్యాత్రుతను ,అదే విధంగా ప్రస్తుతం ఎంపిహెచ్ ఏగాతాత్కాలిక ఉద్యోగిగా విధులు నిర్వహి స్తుశాశ్వత ఉద్యోగిగా నియమితులైన అల్లంపాటి రవీంద్రబాబులకు అభినందనలు తెలుపుతు వైద్యాధికారి డాక్టర్ రామకుమారి ఆద్వ ర్యంలో సన్మాన సత్కార కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి నందు వారి చేసిన సేవలను వైద్యులు వైద్యసిబ్బంది కొనియాడారు. ఈకార్యక్రమంలో కుల్లూరు వైద్యులు ఎస్‌కె అన్వ ర్‌బాషా ,హెచ్‌ఇఒ బాలకొండయ్య, హెల్త్‌సూపర్‌వైజర్ రఘురామయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ



**కావలి రూరల్, అక్టోబరు 30 ప్రభాతవార్త :** సంయుక్త సేవా సంస్థ సభ్యులు నెల్లూరు నగరానికి చెందిన కె. శ్రీనివాసరావు, ఎన్. సి. లలిత దంపతుల కుమారుడు స్వర్గీయ జైసాయిరామ్ భావన్ పేరు మీద కావలి పట్టణ సమీపంలోని బుడమగుంట గిరిజనులకు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ద్వారా బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు కె. శ్రీనివాసరావు, ఎన్. సి. లలితల కుమారుడు మృతి చెంది కొన్ని సంవత్సరాలు గడిచినా ప్రతి నెల ఆయన మృతి చెందిన రోజున అనాధాశ్రమలల్లో, నిరుపేదలు వున్న ప్రదేశాలలో అన్నదానాలు నిర్వహిస్తూ వారి కుమారుడుపై వున్న ప్రేమను చాటుకోవడం జరుగుతుందన్నారు. ఎంతో మంది చనిపోయిన తర్వాత సంవత్సరీకానికి ఏదో ఒక కార్యక్రమం చేసి చేతులు దులుపుకుంటున్న ఈ రోజుల్లో దాతలు మాత్రం తమ కుమారుడు మృతి చెందిన రోజు నాడు ప్రతి నెల నిరుపేదలకు సహాయం చేస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా వారికి తమ సంస్థ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## బాణా సంచా దుకాణాలు పరిశీలించిన సిఐ



**సీతారామపురం అక్టోబర్ 30 ప్రభాతవార్త :** దీపావళి నేపద్యంలో బుధవారం మండలకేంద్రమైన సీతారామపురంలోని 5 బాణా స ంచా దుకాణాలను ఉదయగిరి రక్షక వలయాధికారి వెంకటరావు తనీఖి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బాణా సంచ దుకాణాల యందు బాణాసంచ పేలుళ్ళు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాటికి సంబందించిన రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచుకో వాలని అన్నారు. నిప్పు పుట్టించు వస్తువులను బాణా సంచా దుఖాణం దరికి చేరనీయకూడదని అన్నారు. అందుకు సంబందించి వినియోగదారులకు జాగ్రత్తలు తెలిపారని అన్నారు. వినియోగదారులకు సరసమైన ధరలకే బాణా సంచ మందులను విక్రయించాలని అన్నారు. ప్రజలు బాణా సంచా వినియోగానికి దూరంగా వుండి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎస్‌ఐ శివకృష్ణారెడ్డి సిబ్బంది ఉన్నారు.

## బుచ్చి సిహెచ్‌సి డైరక్టర్‌గా దొడ్ల కోదండరామిరెడ్డి



**బుచ్చిఅక్టోబర్ 30 ప్రభాతవార్త:**బుచ్చిరెడ్డిపాళెం సిహెచ్‌సి డైరక్టర్‌గా దొడ్ల కోదండ రామిరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా పలువురు అభిమానులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. దొడ్ల కోదండరామిరెడ్డి మొదటి నుండి హాస్పట ల్ అభివృద్ధికి తనవంతు కృషి చేశారు. ఆయనను డైరక్ట ర్‌గా నియమించడంతో హాస్పటల్ మరింత అభివృద్ధి చెందుతుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. ఈ సందర్భంగా హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి మాట్లాడుతు తనపైన అపార నమ్మకంతో ఈ బాద్యతను అప్పగించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. సహచర డైరక్టర్లతో కలిసి హాస్పటల్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## వృద్ధులకు వస్త్రాలు అందజేత



**కలువాయి అక్టోబర్ 30 ప్రభాతవార్త :** ఆర్యదయానంద వృద్దుల ఆశ్రమంలో కలువాయికి చెందిన చల్లా రమణారెడ్డి ,రమణమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు చల్లా శ్రీనివాసులురెడ్డి రుషిరెడ్డి సహకారంతో ఆశ్రమంలోని వృద్దులకు దుప్పట్లు వస్త్రాలు, అందజేసి బోజన వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్లపల్లి సోదరులు సునీల్‌కుమార్‌రెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సురేంద్రరెడ్డిలు కార్యక్రమాన్ని నిర్వహించారు .వృద్దుల ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి రాజమ్మ ఆద్వర్యంలో నిర్వహించారు.

## కర్ర దాడిలో గాయపడ్డ మహిళ మృతి



**కావలి రూరల్, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ నందెమ్మపురం గ్రామానికి చెందిన జాలమ్మ(70)ను ఆవుల మునెయ్య కర్రతో దాడి చేయగా గాయపడి మృతి చెందింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి మండలం నందెమ్మపురం గ్రామానికి చెందిన కాటంగారిబాబు అమ్మ జాలమ్మను కాటంగారి బాబు పెద్దకుమార్తె సుబ్బలక్ష్మి భర్త ఆవుల మునెయ్య ఈ నెల 27వ తేది కర్రతో విచక్షణారహితంగా కొట్టాడు. ఆమెకు బలమైన రక్తగాయాలు కావడంతో కావలిలోని ప్రవీణ్ హాస్పిటల్‌కు అక్కడి నుండి నెల్లూరు నారాయణ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా హాస్పిటల్‌కు తీసుకెళ్తుండగా జాలమ్మ మృతి చెందింది. మునెయ్య పరారీలో వున్నాడని పోలీసులు తెలిపారు. జాలమ్మ కుటుంబ సభ్యులు మునెయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం ఫిర్యాదు చేశారు. కావలి రూరల్ సిఐ జి. రాజేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కుష్టుకు నాంది స్పర్శలేని రాగి మచ్చలే



**నెల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త-వైద్యం :** స్పర్శ అనేది లేకుండా రాగిరంగు, తేనె రంగు, నలుపు రంగు కలిగిన పెద్ద మచ్చలు శరీరంపై ఉంటే ఆ మచ్చలు కుష్టువ్యాధికి కారణమవుతాయని జిల్లా కుష్టు, టీబీ, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని టీబీ కార్యాలయంలో డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లతో నెలవారీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సంధ్బంగా డాక్టర్ ఖాదర్‌వలి మాట్లాడుతూ ప్రారంభ దశలో కుష్టును గుర్తిస్తే వైద్యం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. లేదంటే జబ్బు ముదిరి అంగవైకల్యం కలిగే ప్రమాదముందని అన్నారు. కుష్టుకు సంబంధించి ఏ మాత్రం సందేహం కలిగినా వెంటనే పరీక్షలు చేయించాలని ఆదేశించారు. లెప్రసీకి చెందిన రికార్డులు ప్రతి వీహెచ్‌సీ, బీహెచ్‌సీలలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎన్‌ఏయ డాక్టర్ సురేంద్ర, టీహెచ్ వార్డు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, డీపీఎంలు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను అభినందించిన పోర్ట్ సిఈఓ



**ముత్తుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** కృష్ణపట్నం ఉన్నత పాఠశాలలో క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను బుధవారం ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈవో జగదీష్ పటేల్ అభినందించారు. కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడల్లోని వివిధ విభాగాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థులతో కలసి పోర్టులో ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈఓ కలిసారు. ఈ సందర్భంగా సిఈవో జగదీష్ పటేల్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో రాణించే విధంగా ఆదాని పౌండేషన్ కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అందువలన విద్యార్థులకు మానసిక వికాసం కలుగుతుందన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం క్రీడల్లో వివిధ విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మంచి పేరు సాధించాలని కోరారు. బాలికల విద్యార్థులు క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ ఆడేందుకు శిక్షణ ద్వారా ఆదానీ ఫౌండేషన్ కృషి చేస్తుండడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కృష్ణపట్నం హై స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయి క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్ జట్టులో ఆడేందుకు ఎంపికైన వారు త్వరలో రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక ప్రక్రియలో పాల్గొంటారని ఉపాధ్యాయులు సిఈఓకు వివరించారు. కృష్ణపట్నం ఉన్నత పాఠశాల పిడి అరుణ కుమారి, విద్యార్థులకు క్రికెట్ కోచింగ్, ఇతర క్రీడల కోచింగ్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్, డాక్టర్ రమేష్ బాబు, వి. ఉమ, అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## నలంద విద్యాసంస్థల్లో ఘనంగా దీపావళి వేడుకలు



**కావలి రూరల్, అక్టోబరు ప్రభాతవార్త :** కావలి పట్టణం గాయత్రినగర్‌లోని నలంద సిబియస్‌ఈలో, వెంగళరావునగర్‌లోని నలంద ఈటెక్నో ఇంగ్లీషు మీడి యం హైస్కూలులో బుధవారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వివిధ సాంస్కృ తిక కార్యక్రమాలలో పాల్గొని అలరించారు. అనంతరం నలంద విద్యాసంస్థల అధినేత యం. డి. మజహార్ మాట్లాడుతూ దీపావళి పండుగ పాపంపై పుణ్యం, అజ్ఞానంపై జ్ఞానం విజయ సాధనకు, సర్వమత సామరస్యానికి ప్రతీక అని తెలిపారు. ఉపాధ్యాయులు దీపావళి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ ఫరిదాబేగం మాట్లాడుతూ దుష్ట సంహారం కొరకు నరకాసురుడిని సత్యభామ శ్రీకృష్ణుడు సహాయంతో వదించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వసీం, ఫహీం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి నాట్లు వేసేందుకు రైతులు సిద్ధం కావాలి



**సైదాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** మండలంలోని రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధం కావాలని మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి తెలిపారు. మండల పరిధిలోని రామసాగరం, సైదాపురంలోని రైతు సేవ కేంద్రం పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వేసిన పంటలను ఆమె పరిశీలించారు. అనంతరం వ్యవసాయ శాఖకు సంబంధించి సీసీ ఆర్సీ కార్డులు, వ్యవసాయ యాంత్రీకరణ, ఈ పంట నమోదు, ఈకేవైసీ, భూసార పరీక్షలపై రైతులతో చర్చించారు. అలాగే ఉద్యానశాఖ, సంబంధిత శాఖలకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై రైతులకు ఆమె వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రబీ సీజన్ మొదలు కావడంతో వరి పంటలు వేసేందుకు రైతులు సిద్ధం కావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, వ్యవసాయ సహాయకులు సుబ్బారావు, పుష్పలత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది ద్వారా రైతులకు అవగాహన



**సీతారామపురం అక్టోబర్ 30 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి, చిన్ననాగంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం మండల వ్యవసాయాధికారి టి. చెన్నారెడ్డి నిర్వాహి ంచారు. అనంతరం ఆయన మాట్లాడుతు పబ్బులేటిపల్లిలో సాగులో ఉన్న ప్రతి పంటను పరిశీలించారు .ప్రత్తిలో పచ్చదోమ గుర్తించడం జరిగింది. అనంతరం రైతు నివారణ చర్యలు తెలిపారు. చిన్న నాగంపల్లిలో పసుపు పంటను పరిశీలించారు. జంకు లోపం గుర్తించారు. నివారణ చర్యలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదెయ్య, ఏహెచ్‌ఎ మహేశ్వరీ, మార్కెట్ యార్డు అసిస్టెంట్ చిరంజీవి, బిఏఏ లక్ష్మీ నారాయణ మరియు రైతులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి చదరంగం పోటీలకు గొట్టేటి హిమతేజస్విని



**బుచ్చి అక్టోబర్ 30 ప్రభాతవార్త :** జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ చదరంగం పోటీలకు నారాయణ స్కూల్ విద్యార్థిని గొట్టేటి హిమతేజస్విని ఎంపికైంది బాపట్ల జిల్లా ఎడ్లపల్లి గ్రామంలో ఈనెల 28 ,29 తేదిలలో నిర్వహించిన 68 వ రాష్ట్రస్థాయి అండ్ 17 బాలికల చదరంగం పోటీల నందు బుచ్చి రెడ్డిపాళెం నారాయణ స్కూల్‌లో 9 వ తరగతి చదువుతున్న గొట్టేటి హిమ తేజస్విని ప్రథమస్థానంలో నిలిచింది. నవంబర్‌లో మధ్య ప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి చదరంగం పోటీలకు అర్హత సాధించింది. స్కూల్ ఉపాధ్యా యులు, తోటి విద్యార్థులు ఆచిన్నారిని అభినందించారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి పనులపై సమీక్ష



**సైదాపురం, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులపై ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలానికి కేటాయించిన 42 ఫారం ఫాండ్‌లు, సోక్‌పిట్ల ప్రగతి, కొత్తగా ఇవ్వాల్సిన జాబ్ కార్డులు, చేపట్టనున్న ఉపాధి పనుల విషయమై ఆయన వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

## కావలి ఎమ్మెల్యే దగుమాటిని సత్కరించిన టు టౌన్ నూతన సిఐ



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కావలి రెండవ పట్టణం సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరిబాబు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో నూతన సిఐ గిరిబాబు ఎమ్మెల్యే దగుమాటిని సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, శాంతి భద్రతలు కాపాడాలని సిఐని కోరారు.

## టిడిపి సభ్యత్వాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్న పద్మావతిశ్రీదేవి



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జీవితకాల సభ్యత్వాన్ని ఆ పార్టీ మహిళా నాయకురాలు సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి బుధవారం ఎమ్మెల్యే దగుమాటి చేతుల మీదుగా అందుకు న్నారు. లక్ష రూపాయలు చెల్లించి టిడిపి సభ్యత్వ కార్డును అందుకున్నారు. జీవితకాల సభ్యత్వాన్ని స్వీకరించినందుకు ఎమ్మెల్యే ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

## రమణయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కావలి పట్టణ 14వ వార్డు ముసునూరుకు చెందిన రావినూతల రమణయ్య బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి రమణయ్య నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నేడు కావలి కాలువకు సోమశిల నీరు విడుదల ఎమ్మెల్యే



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త :** నేడు కావలి కాలువకు సోమశిల నీరు విడుదల చేస్తున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు సంగంలోని హెడ్‌రెగ్యులేటరీ నుండి కావలి కాలువకు సోమశిల నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. గతానికి భిన్నంగా రెండు నెలల ముందే కాలువకు నీరు అందిస్తున్నామన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. రైతులు నిర్భయంగా పంటలు వేసుకోవచ్చని ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు.

## ఆధాని వరల్డ్ స్కూల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు



**ముత్తుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** ఆదాని వరల్డ్ స్కూల్‌లో దీపావళి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ పాఠశాల సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటి విలువలను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తామని తద్వారా విద్యార్థులలో అలవాట్లు మారి వారి వృద్ధికి సమాజాభివృద్ధికి దోహదపడుతాయని తెలియజేశారు. దీపాలను వెలిగించి సాంస్కృతిక కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా అదాని ఫౌండేషన్ చీఫ్ అకాడమిక్ ఆఫీసర్ పాల్గొన్నారు. విద్యార్థులకు దీపావళి విశేషాలు తెలియజేశారు. అలాగే పాఠశాల విద్యార్థులు నాలుగవ తరగతి మిథిన్ శ్రీనివాస్, ఎనిమిదవ తరగతి దేవవర్షిణి కూచిపూడి భరతనాట్య నృత్యాలతో అలరించారు. ఏడవ తరగతి విద్యార్థులు నరకాసుర వధను నాటక రూపంలో ప్రదర్శించారు. నాలుగవ తరగతి విద్యార్థులు హ్యాపీ దివాళి అంటూ గ్రూప్ డాన్స్‌తో అలరించారు. దీపావళి పండుగ సందర్భంగా పోటీలను నిర్వహించారు. గ్రీటింగ్ కార్డు తయారీ తోరణాల తయారీ, ఆకాశ దీపాలను వెలిగించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ వరలక్ష్మి నరకాసుర చరిత్ర గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ రాబిన్ కోఆర్డినేటర్స్ ఉష, దేవకీ, సుమన్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నెల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త-వైద్యం :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా నిలవ రిస్తూ భావితరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించాలని నగర కార్పొరేషన్ కమీషనర్ తెలిపారు. బుధవారం నెహ్రు యువ కేంద్రం, కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వీఎస్‌యు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్, కృష్ణచైతన్య డిగ్రీ కాలేజీ, నెల్లూరు నర్సింగ్ స్కూల్, జీజీ హెచ్ సంయుక్త ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు దివాలి విత్ మై భారత్ కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ క్లీనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు మున్సిపల్ కమీషనర్ సూర్యతేజ ఐఏఎస్ పాల్గొని మాట్లాడుతూ వాతావరణం, పర్యావరణ పరిరక్షణకు యువతీ యువకులు నడుంబిగించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. స్వచ్ఛభారత్ మీద అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ప్లాస్టిక్ నియంత్రణ మీద అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రతి వ్యర్థాలను పొడి, తడి, మెడికల్ వ్యర్థాలను వేరువేసి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నెహ్రు యువకేంద్ర యూత్ ఆఫీసర్ ఏ. మహేంద్రరెడ్డి మాట్లాడుతూ దివాలి విత్ మై భారత్ దేశం మొత్తం జరుపుకుంటుందని, యువతలో సేవా భాశాన్ని, దేశభక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలోని చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలను క్లీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ సిద్దా నాయక్, సెట్నెల్ సీఈఓ బి. శ్రీనివాసులు, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ షేక్ మస్తాన్ భాషా, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, పీహెచ్‌పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, వివిధ నర్సింగ్ స్కూల్ స్టూడెంట్స్, ఎన్‌వైకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగమిట్టలో సభ్యత్వ నమోదు



**వింజమూరు, అక్టోబర్30ప్రభాతవార్త:** వింజమూరులోని గంగమిట్ట లో బుధవారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ , ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం కార్యకర్త కుటుంబానికి భరోసా అన్నారు . టిడిపి వంద రూపాయల సభ్యత్వంతో ప్రమాదం జరిగినప్పుడు 2లక్షల నుండి 5లక్షల వరకు భీమా పొందవచ్చన్నారు. ప్రతి టిడిపి కార్యకర్త, వారి కుటుంబ సభ్యులు సభ్యత్వం తీసుకోవడం మంచిదన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర



**మర్రిపాడు, అక్టోబర్30ప్రభాతవార్త:** ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కుకోకుండా సైబర్ నేరాలను అరికట్టడంలో కుటుంబ సభ్యులు , పరిచయస్తులకు అవగాహన చేయాలని జిల్లా ఎస్పీఆదేశాలతో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావ్ ఆధ్వర్యంలో మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల నివారణలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీనివాసరావ్ మాట్లాడుతూ మంచి సమాజం నిర్మించడంలో విద్యార్థులు ,యువత పాత్ర కీలకమైందన్నారు. క్రమశిక్షణతో చదవడమే కాకుండా సత్ప్రవర్తన తో తల్లిదండ్రుల ఆశయాలకు చేరువకావాలన్నారు. చెడును దూరం చేసుకొని మంచి బాటలు వేయాలన్నారు. సునాయాసంగా డబ్బు సంపాదించేందుకు సైబర్ నేరగాళ్ళు సాంకేతికంగా నిష్ణాతులుగా మారి దేశభద్రతకు సైతం సవాళ్ళు విసురుతున్నారన్నారు. వీరిలో కొంతమంది హ్యాకర్లుగా మారుతున్నారు. వ్యక్తులు, సంస్థలను లక్ష్యంగా చేసుకొని ఒక ప్రణాళిక ప్రకారం నేరాలకు పాల్పడుతున్నారు. అయితే ముందు జాగ్రత్తలు తీసుకోవడం వలన నేరాలకు అడ్డుకట్ట వేయడానికి అవకాశం ఉంటుందని పలువురు పోలీసు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కాలేజీ ప్రిన్స్‌పాల్, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌ఈని కలిసిన మిడతల



**నెల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త-వైద్యం :** జల వనరుల శాఖ నూతన ఎస్‌ఈ దేశయ్ నాయక్‌ను బుధవారం ఎస్‌ఈ ఛాంబర్లో మర్యాదపూర్వకంగా భారతీయ జనతా పార్టీ నమామీ గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ కలిశాడు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా పెన్నా నది పరివాహక ప్రాంతంలో ఫ్లడ్ బ్యాంకుల నిర్మాణం కోసం దృష్టి పెట్టాలని బీజేపీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. అలాగే వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున పంట కాలువల్లో చివరి ఆయకట్టుకు సాగునీరు అందేందుకు అడ్డంకిగా ఉన్న గుర్రపు డెక్కను తొలగించే ప్రక్రియ వేగవంతం చేయాలని రమేష్ ఎస్‌ఈ కి విజ్ఞప్తి చేశారు. ఎస్‌ఈని కలిసిన వారిలో బీజేపీ నేత నీలిశెట్టి లక్ష్మణరావు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నెల్లూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త-వైద్యం :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా నిలవరిస్తూ భావితరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించాలని నగర కార్పొరేషన్ కమీషనర్ తెలిపారు. బుధవారం నెహ్రు యువ కేంద్రం, కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వీఎస్‌యు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్, కృష్ణచైతన్య డిగ్రీ కాలేజీ, నెల్లూరు నర్సింగ్ స్కూల్, జీజీ హెచ్ సంయుక్త ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ నందు దివాలి విత్ మై భారత్ కార్యక్రమంలో భాగంగా హాస్పిటల్ క్లీనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు మున్సిపల్ కమీషనర్ సూర్యతేజ ఐఏఎస్ పాల్గొని మాటా్లడుతూ వాతావరణం, పర్యావరణ పరిరక్షణకు యువతీ యువకులు నడుంబిగించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. స్వచ్ఛభారత్ మీద అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నందు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి ప్లాస్టిక్ నియంత్రణ మీద అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రతి వ్యర్థాలను పొడి, తడి, మెడికల్ వ్యర్థాలను వేరువేసి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నెహ్రు యువకేంద్ర యూత్ ఆఫీసర్ ఏ. మహేంద్రరెడ్డి మాట్లాడుతూ దివాలి విత్ మై భారత్ దేశం మొత్తం జరుపుకుంటుందని, యువతలో సేవా భాశాన్ని, దేశభక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలోని చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలను క్లీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ సిద్దా నాయక్, సెట్నెల్ సీఈఓ బి. శ్రీనివాసులు, డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ షేక్ మస్తాన్ భాషా, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, పీహెచ్‌పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, వివిధ నర్సింగ్ స్కూల్ స్టూడెంట్స్, ఎన్‌వైకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



**విడవలూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** మండల ప్రజలు దీపాల వెలుగులు టపాసుల సందళ్ల బొమ్మల కొలువుల ఆనందాలు ప్రతి కుటుంబంలో దీపావళి పండుగ రోజున ప్రతి కుటుంబంలో ఆనందాన్ని కలిగించాలని కోరుకుంటూ స్థానిక ఎంపిడిఓ నగేష్ కుమారి బుధవారం దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## దామెగుంటలో పొలం పిలుస్తుంది



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 30, ప్రభాతవార్త :** మండలంలోని తలమంచి, దామెగుంట గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పొలం పిలుస్తు ంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అవగా హన కార్యక్రమం ఏర్పాటు చేసి మాట్లాడారు. రైతులు నారుమడిలో కార్బొప్యూరిన్ 3 కేజీలు, 160 గ్రాములు గుళికలు ఒక ఎకరాకి వాడుకోవాలని సూచించారు. అదే విధంగా రైతులకు వరి పంటలపై ఎరువు, పురుగుమందులు వాడినట్లయితే దిగుబడులు అధికంగా రావడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పశువర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ పశువుల్లో వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వాడుకోవాలి పశువులకు ఏదైనా సమస్య ఉన్నట్లయితే తెలియజేయాలని కోరారు. అలాగే ప్రకృతి వ్యవసాయ వరిలో విత్తనశుద్ధి చేసుకోవాలని రైతులకు ప్రకృతి వ్యవసాయ అధికారులు పలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ. అనూష, లిఖిత, ప్రసాద్, సర్పంచ్, భాస్కర రావు, వెంకటేశ్వరరావు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యంపై అవగాహన కల్పించాలి ఎంపిడిఓ సుబ్బారావు



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 30, ప్రభాతవార్త :**మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు నైపుణ్యం సర్వే ఎంపిడిఓ సుబ్బారావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో 18 సంవత్సరాల నుంచి 50 లోపు చదువుకున్న వారికి సంబంధించి నైపుణ్యం సర్వే త్వరలో జరుగుతుందని సర్వేలు ఆసక్తికర రంగములకు సంబంధించిన పేర్లనమోదు చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగల రంగంలో శిక్షణ పొందుపరిచి వారికి జీవన ఉపాధి కల్పించబడుతఉందని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, పిటిపిఆర్ డి. సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీకి ఎమ్మెల్యే రాక



**విడవలూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుక్రవారం చౌకచర్ల గ్రామానికి రానున్నట్టు ఎంపిడివో నగేష్ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరుకావాలని పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో దీపావళి సంబరాలు



**విడవలూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** మండలంలో అంగన్వాడి కేంద్రాల్లో దీపావళి వేడుకలు ముందుగా ముదివర్తి ఊటుకూరు, అన్నారెడ్డిపాలెం పంచాయితీలలో సూపర్వైజర్ రమణి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలు చిన్నారులకు బొమ్మల కొలువుల ఆనందాలు, కాకర్ల, కొవ్వొత్తులు కేంద్రాల్లో వెలిగించి సంతోషాలతో ఆనందపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## టిటిటి బోర్డు మెంబర్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



**విడవలూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** జిల్లాలో అలుపెరగని నాయకురాలు ప్రజల పెన్నిధి కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన సందర్భంగా టిడిపి మండల నాయకులు అడపాల శ్రీధర్‌రెడ్డి, సత్యవోలు సత్యం రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆవుల వాసు, చెముకుల చైతన్య, తాతా బాలకృష్ణ, రామిశెట్టి వెంకటేశ్వర్లు, చెముకుల శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేవారు.

## నారుమళ్ళకు విత్తనాలు సిద్ధం

**విడవలూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త :** మండలంలోని చౌక చర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిపిటి 5204, అక్టోబర్ 10 నుండి నారు చల్లకం కెఎన్ఎం 1638 నవంబర్ నుండి డిసెంబర్ వరకు నారుమడులు పెంపు సాగు చేసుకోవచ్చన్నారు. అలాగే సమాచార హక్కు చట్టం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఒగు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

